
క్లుప్తంగా

వేలంపాటలో అమ్మవారి చీర


లడక్ బజార్‌లో అమ్మవారు

మధిర: పట్టణంలోని లడక్ బజార్ దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి కనకదుర్గాదేవి అవతారంలో అలంకరించిన పట్టు చీరను శివాని జ్యువెలర్స్ యాజమాన్యం మహంకాళి శ్రీనివాసరావు, బోనాల నాగేశ్వరరావు, అచ్చం అప్పారావులు రూ.31,116లకు వేలంపాట ద్వారా పొందారు. అదేవిధంగా అమ్మవారికి అలంకరించిన ముక్కుపుడకని లడక్ బజార్ నివాసులు కిరాండి రిషికేష్ లక్ష్మి దంపతులు రూ.11,116లకు, అమ్మవారి కుంకుమ భరిణి పగడాల యమున రూ.9,116లకు, అమ్మవారికి అలంకరించిన గజ్జలను జయలక్ష్మి రూ.12,116లకు వేలంపాట ద్వారా పొందారు.

శివాలయంలో చండీహోమం

కారేపల్లి: కారేపల్లిలోని శ్రీవిఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి (శివాలయం) దేవాలయ ప్రాంగణంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా.. ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపం వద్ద వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శుక్రవారం చండీహోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నరసింహారావు గుప్తా, సురేష్ బూబ్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రమేష్, రాజు దంపతులు పీటలపై కూర్చొని హోమకార్యక్రమ తంతు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.


కల్లూరురూరల్‌లో..


ముదిగొండ: యడవల్లి లక్ష్మీపురంలో..


కొణిజర్లలో..


సత్తుపల్లిరూరల్‌లో..


చింతకాని: నాగులవంచలో..

శ్రీమహిషాసురమర్దినిదేవిగా.. అమ్మవారు

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తొమ్మిదో రోజు అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినిదేవి అవతారంలో దర్శనమివ్వగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి అవతారం యొక్క విశిష్టితను వివరించారు. అనంతరం పలు మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


వైరారూరల్: రెబ్బవరంలో అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు

మండపాల్లో అన్నదానం..


కల్లూరు: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


తల్లాడ: వెంగన్నపేటలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మట్టా దయానంద్


ఏన్కూరులో..

మంత్రి తుమ్మలను కలిసిన లారీ యజమానులు

సత్తుపల్లి: లారీ యజమానుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం దమ్మపేట మండలం గండుగలపల్లి స్వగృహంలో కలిసి వినతిపత్రం అందించారు. నూతనంగా ఎన్నికైన లారీ యజమానుల సంఘాన్ని అభినందించారు. కార్యక్రమంలో లారీ యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రావి నాగేశ్వరరావు, కొండపల్లి రమేష్‌రెడ్డి, ఎస్‌కే మౌలాలీ, ఎస్‌కే ఖలీల్ పాల్గొన్నారు.

భక్తుల కొంగుబంగారం.. శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం

సత్తుపల్లిటౌన్: కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారంగా శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం భాసిల్లుతోంది. సత్తుపల్లి ఊరు పుట్టకముందే 500 సంవత్సరాలకు పూర్వమే వెలసిన ఆలయంగా పూర్వీకులు చెబుతుంటారు. స్థానిక హనుమాన్‌నగర్‌లోని ఈ ఆలయం సత్తుపల్లి తొలి ఆలయంగా ప్రసిద్ధిగాంచింది.

రాజకీయ నేతలకు సెంటిమెంట్..

ఊరికి ఈశాన్యంలో ఉన్న ఈ ఆలయాన్ని సందర్శించి ఏ కార్యం తలపెట్టినా శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ ప్రాంత ప్రజలకే కాకుండా రాజకీయ నేతలు కూడా సత్తుపల్లిని సందర్శించిన ప్రతి సందర్భంలోనూ హనుమాన్‌నగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయాన్ని దర్శించటం ఆనవాయితీగా మారింది. సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రాజకీయ ప్రముఖులు తుమ్మల నాగేశ్వరరావు, జలగం ప్రసాదరావు, జలగం వెంకటరావు, సండ్ర వెంకటవీరయ్య, డాక్టర్ మట్టా రాగమయి వంటి ప్రముఖులంతా కూడా ఈ ఆలయంలో పూజలు చేసిన తర్వాతనే ఎన్నికల నామినేషన్, ప్రచారానికి దిగటం జరిగింది.

రేపు శంకుస్థాపన..

రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయశాఖ ద్వారా మంజూరైన రూ.30 లక్షలతో పాటు సుమారు రూ.కోటి అంచనా వ్యయంతో ఆలయ పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 13వ తేదీన ఆదివారం ఉదయం 7.50 గంటలకు ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ముఖ్యఅతిథులుగా హాజరౌతారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.


పునఃప్రతిష్ఠకు సిద్ధమైన ఆలయం (ఇన్‌సెట్) శ్రీప్రసన్నాంజనేయస్వామి

ఒకే ఊరు నుంచి 10 మందికి ఉద్యోగాలు


ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులు

ఎర్రుపాలెం: మండలంలోని రాజులదేవరపాడు గ్రామానికి చెందిన 10 మంది అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ప్రతిభ చూపి ఉపాధ్యాయులుగా కొలువులు సాధించారు. ఉద్యోగాలు సాధించిన వారిలో వెన్నపూస శ్రీనివాసరెడ్డి, వెన్నపూస అప్పిరెడ్డి, వెన్నపూస మధుసూదన్‌రెడ్డి, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, వేమిరెడ్డి రాధారుక్మిణి, దుద్దుకూరు గోపీక్రిష్ణ, దుద్దుకూరు కృష్ణవేణి, పొదిలి సాంబయ్య, పొదిలి వెంకటనారాయణ, కోమిటి కోటేశ్వరరావు ఉన్నారు. దీంతో వారిని మాజీ సర్పంచ్‌లు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, గూడూరు రమణారెడ్డి తదితరులు అభినందించారు.

రెబ్బవరంలో ఎనిమిది మంది..

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం గ్రామంలో ఎనిమిది ఉపాధ్యాయ పోస్టులను సాధించడంతో.. శుక్రవారం వారిని రెబ్బవరం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు, పీఆర్టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. స్కూల్ అసిస్టెంట్‌గా టి.గోపాలరావు, ఎస్టీజీలుగా టి.శిరీష, ఎస్.దివ్య, జి.సుజాత, బత్తుల కవిత, పిట్టల రాము, షేక్.ఖాసీం, ఉషలు టీచర్ పోస్టుల్లో నియమితులయ్యారు.


వైరారూరల్: ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సత్కరిస్తున్న దృశ్యం

స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపిక..

కొణిజర్ల: మండలంలోని లాలాపురం గ్రామానికి చెందిన శాఖమూడి సుభాషిణి సోషల్ స్టడీస్ విభాగంలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపిక కావడంతో తెలంగాణ రైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. సుభాషిణి ప్రస్తుతం కొణిజర్ల కస్తూర్బాగాంధీ పాఠశాలలో సోషల్ టీచర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, నాయకులు చలపతిరావు, నరసయ్య, పురుషోత్తం, బ్రహ్మేశ్వరరావు, సులోచన, సీఐటీయూ వైరా టౌన్ కన్వీనర్ రామారావు తదితరులు ఆమెను అభినందించి సత్కరించారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన అక్ష శ్రీవల్లికి సన్మానం

తల్లాడ: ఇటీవల జరిగిన నీట్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకును సాధించి మెడికల్ సైన్స్ ఓరుగల్లు కళాశాల నందు మెడికల్ సీటు సాధించిన తల్లాడకు చెందిన అక్ష శ్రీవల్లిని శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టెన్త్, ఇంటర్‌లో 10 జీపీఏ సాధించి నీట్ ప్రవేశ పరీక్షలో వరంగల్ ప్రతిమ రిలీవ్ ఇన్‌స్టిట్యూట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యంలో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగులు, కృష్ణారావు, నాగేశ్వరరావు, రమేష్, కిరన్, నరేష్, సుధాకర్ పాల్గొన్నారు.


శ్రీవల్లిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

భట్టికి న్యాయవాదుల సన్మానం


భట్టిని సన్మానిస్తున్న న్యాయవాదులు

మధిర: మధిరలో సబ్ కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. మధిర సబ్ కోర్టు ఏర్పాటుతోపాటు కోర్టు భవనాల నిర్మాణానికి రూ.24 కోట్లు నిధులు మంజూరికి కృషి చేసిన భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో న్యాయవాదులకు ఎటువంటి అవసరం వచ్చినప్పటికీ తన సహకారం పూర్తిగా ఉంటుందని తెలిపారు.

రామాలయ అభివృద్ధికి సహకరించండి..

మధిర పట్టణంలోని అత్యంత పురాతనమైన మహిమాన్వితమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను భక్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆలయంలో శాశ్వత అర్చకుల నియామకం కోసం, ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం అందజేసిన వారిలో శివరాజు శ్రీనివాసరావు, మాదిరాజు దుర్గాప్రసాద్, లక్ష్మీపతిరావు, చక్రవర్తుల వరదరాజన్ ఉన్నారు.

నేడు భట్టి పర్యటన

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో నిర్మించతలపెట్టిన ఇందిరా డెయిరీ భవన నిర్మాణానికి 12న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, పార్టీ నాయకులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు ఎన్నారైల చేయూత అభినందనీయం


విద్యార్థినికి నగదు అందజేస్తున్న అదనపు డీసీపీ నరేష్‌కుమార్

వైరా: అమెరికాలో ఉంటూ ఇక్కడి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలుస్తున్న కొండబోలు సురేష్ అభినందనీయుడని అదనపు డీసీపీ ఏ.నరేష్‌కుమార్ తెలిపారు. వైరాలోని గుట్టబడి పాఠశాలలో ఉపాధ్యాయుడు సూర్యప్రకాశరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో పలువురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించగా అదనపు డీసీపీ మాట్లాడారు. ఈ సందర్భంగా దిద్దిపూడికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి శ్రీహర్షితకు రూ.5వేలు, బాసరలో ఇంజనీరింగ్ చదువుతున్న కేజీ సిరిపురానికి చెందిన కొండూరి శివసాయికి రూ.15వేలు, గొల్లపూడికి చెందిన షేక్ చాందినీకి రూ.10వేలు, ఎం.ప్రణయ్, నాగలక్ష్మికి రూ.5వేల చొప్పున అందజేశారు. అలాగే, శ్రీహర్షిత వైద్యవిద్యకు అయ్యే ఖర్చు భరిస్తామని సురేష్ చెప్పారని తెలిపారు. ఆతర్వాత సత్తుపల్లికి చెందిన మెడికో శివభార్గవికి కొండబోలు లలిత రూ.35 వేల ఆర్థిక సాయం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కల్లూరు: ఇఫ్టూ విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ.. శుక్రవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కల్లూరులో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు ఖమ్మంపాటి పుల్లారావు మాట్లాడుతూ.. భారత దేశంలో 14 రాష్ట్రాల్లో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీనం అవుతుందన్నారు. ఈ మేరకు ఈ నెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలన్నారు. హమాలీ సంఘం నాయకులు సత్యం, యేసు, వెంకటి, రాంబాబు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, గోపాలస్వామి, పుల్లారావు, వీరభద్రం, కృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మృతి

తల్లాడ: మండలంలోని బాలపేట గ్రామంలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, శతాధిక వృద్ధుడు తొగరు లాలయ్య (101)అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1047–48 సంవత్సరంలో జరిగిన తెలంగాణా సాయుధ పోరాటంలో లాలయ్య గడల సీతారామయ్య దళంలో కొరియర్‌గా పని చేశాడు. ఆయన మృత దేహాన్ని మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వెంకట నరసింహారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి, డి.వెంకట్‌లాల్ సందర్శించి నివాళులర్పించారు.

ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట చర్యలు

కల్లూరురూరల్: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ పులి సాంబశివుడు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సారి ప్రభుత్వం సన్నరకాలకు, దొడ్డు రకాల దాన్యాలకు వేరువేరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేపట్టాలని సూచించారు. కల్లూరు మండలంలో పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్‌ల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దీనికి సంబంధించి మండలంలో ఐదు గురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఏఓ, ఐకేపీ ఏపీఎం, ఎంపీఓలతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశంలో పీఏసీఎస్‌ల సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష..

కారేపల్లి: మండలంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మండల ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్ శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కారేపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఐదు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు, రెండు ధాన్యం కేంద్రాలను సహకార సంఘాల ద్వారా, మరో మూడు కేంద్రాలను ఐకేపీల ద్వారా ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ సంపత్ కుమార్, ఏఓ బట్టు అశోక్ కుమార్, ఎంపీఓ రవిప్రసాద్, సొసైటీ సీఈఓ బొల్లు హన్మంతరావు, ఏఈఓ లు, సీసీలు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.


కారేపల్లి: మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్, అధికారులు

ఏజంట్లు కావలెను
ఖమ్మం జిల్లాలో ఈ క్రింది ఏరియాలకు సాక్షి పేపర్ పంపిణీ చేయుటకు ఏజంట్లు కావలెను.
మధిర, నేలకొండపల్లి
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెల బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
సంప్రదించవలసిన నెంబర్: 90591 15968

మీలోని ప్రతిభకు చక్కటి సాక్షి అవకాశం
భద్రాచలం నియోజకవర్గంలో
S.R. గా పని చేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను.
అర్హతలు : ఇంటర్ పాస్ / ఫెయిల్ వయస్సు : 19 నుండి 30 సం॥ల లోపు
అనుభవం : ఇతర దినపత్రికలలో సేల్స్ విభాగంలో పని చేసిన వారు, వివిధ కంపెనీలలో మార్కెటింగ్ రంగాలలో పని చేసిన వారు, కొత్తవారు కూడా దరఖాస్తు చేయవచ్చును.
ఇంటర్వ్యూ తేది : 15-10-2024 మంగళవారం, మ॥ 2 నుండి సా॥ 5 గం॥ల వరకు
ఇంటర్వ్యూ జరుగు స్థలం
సాక్షి యూనిట్ ఆఫీస్
తనికెళ్ళ గ్రా॥, కొణిజర్ల మం॥ ఖమ్మం జి॥
షేక్ అబ్దుల్లా, మేనేజర్, సర్క్యులేషన్
సెల్ : 9603462537
మార్కెటింగ్ రంగంపై ఆసక్తి ఉన్నవారు బయోడేటా, 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, జిరాక్స్ సర్టిఫికెట్లతో సంప్రదించండి.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ ఖమ్మం మమత హాస్పటల్ వద్ద విలాసవంతమైన 3 బెడ్‌రూమ్స్ తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ అన్ని వసతులతో అమ్మబడును. బుకింగ్స్ జరుగుచున్నవి. 9010481234. [M-1185402]
■ గజం 2500/– నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటి వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు 30 ఎర్రచందనం మొక్కలతో 5 &10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా॥ గోల్డ్ కలదు. సంప్ర: 7569587521 [G-3177]

Wanted
■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1185473]
■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్ ను పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 20K. Ph: 8977639662, 8977639663 [H-796283]
■ విజయవాడలో పేషెంట్‌లని, పెద్దవారిని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు నర్సులు (ANM, GNM) హాస్పిటల్స్‌లో పనిచేసిన ఆయాలు, హోమ్‌కేర్‌లో అనుభవమున్న కేర్ టేకర్స్ కావలెను. జీతం 16K-26K కాల్ / వాట్సప్ ✆ 91608 35559, 98850 25559 [B-264]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
సాక్షి క్లాసిఫైడ్స్
ఈ పేజీలలో ప్రకటనల కొరకు మా ప్రతినిధులను సంప్రదించండి
వివరాలకు :

ఖమ్మం	9010299957
	9705444182
కొత్తగూడెం	9010223783
పాల్వంచ	9705444183
భద్రాచలం	9951602914
మణుగూరు	9705944416
సత్తుపల్లి	9652868642
మధిర	9949927792

సాక్షి ద్వారా మీ చిన్నారి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేయండి
కేవలం రూ. 500/– మాత్రమే
(GST 5% అదనం)

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విజయదశమి శుభాకాంక్షలు
శ్రీ శ్రీ హియరింగ్ కేర్
Caring your Hearing..



హియరింగ్ ఏడ్స్ పై ప్రత్యేక డిస్కౌంట్స్
100% బ్లూ టూత్, రీ-చార్జబుల్ హియరింగ్ ఏడ్స్
బాబురావు పెట్రోల్ బంక్ ప్రక్కన, ఆర్.సి.యమ్. చర్చి ఎదురుగా, వైరా రోడ్, ఖమ్మం.
CH. చంద్రశేఖర్ :9391078241, 8919338215



విజయదశమి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతనిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దసరా శుభాకాంక్షలు..
శ్రీ వేంకటేశ్వర కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ లంకెల మోహన్‌రెడ్డి
శ్రీ రైతుమిత్ర కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ మల్లాది సవిత
శ్రీ విజయదుర్గా కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ సామినేని సాంబశివరావు
శ్రీ హనుమాన్ కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ హనుమళ్ళ అనిల్‌కుమార్
శ్రీ వైకుంఠం కోల్డ్‌స్టోరేజ్ ప్రై॥ లిమిటెడ్ – మేనేజింగ్ డైరెక్టర్: బొల్లా కరుణాకర్
శ్రీ గణేష్ కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ ఈదర సుబ్బారావు
శ్రీ కిసాన్ ఫామ్ కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ మల్లాది వాసు
శ్రీ బాలాజీ కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ వనమా హరిబాబు
శ్రీ షణ్ముఖ కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ నంబూరి శ్రీహరిరావు
శ్రీ అమృత కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ కళ్యాణపు పుల్లారావు
శ్రీ మైత్రి కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ శ్రీరామనేని నాగేశ్వరరావు (SNR)
శ్రీ సప్తగిరి కోల్డ్‌స్టోరేజ్ – ప్రొ॥ కంచేటి భద్రయ్య
శ్రీ మాత కోల్డ్‌స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్ – మేనేజింగ్ డైరెక్టర్: మందడపు రామకృష్ణ

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.
కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083
సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24
మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎస్. జయరాజు - 96528 68642